క్లుప్తంగా

ఆలయ నిర్మాణానికి టీటీడీ సాయం కోసం వినతి



వై.వి.సుబ్బారెడ్డికి వినతిపత్రం అందిస్తున్న బానాల శ్రీనివాసరావు

సీతంపేట: జీవీఎంసీ 44వ వార్డు అక్కయ్యపాలెం మెయిన్‌రోడ్‌లో ఉన్న వేణుగోపాల స్వామి ఆలయం పునర్నిర్మాణానికి టీటీడీ నుంచి సాయం అందించాలని కార్పొరేటర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ బానాల శ్రీనివాసరావు టీటీడీ చైర్మన్, వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని కోరారు. వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కె.కె.రాజు సమక్షంలో మంగళవారం ఆయన్ను కలిసి, వినతిపత్రం అందజేశారు. దీనిపై వైవీ సుబ్బారెడ్డి సానుకూలంగా స్పందించారని బానాల తెలిపారు.

రూ.20 లక్షలతో సీసీ డ్రెయిన్ల పనులు



పనులు ప్రారంభిస్తున్న కె.కె.రాజు

సీతంపేట: జీవీఎంసీ 26వ వార్డు 129 సచివాలయ పరిధిలో రూ.20 లక్షల వ్యయంతో రామకృష్ణానగర్, లలితానగర్ ప్రాంతాల్లో నిర్మించనున్న సీసీ డ్రెయిన్ల పనులను వైఎస్సార్ సీపీ ఉత్తర సమన్వయకర్త, రాష్ట్ర నెడ్‌క్యాప్ చైర్మన్ కె.కె.రాజు ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో 26వ వార్డు ఇన్‌చార్జి, మహిళా విభాగం జోనల్ ఇన్‌చార్జి పీలా వెంకటలక్ష్మి, జోనల్ కమిషనర్ విజయలక్ష్మి, ఏఈ శ్రీరామమూర్తి, డైరెక్టర్ పాండవ శ్రీను, స్థానిక నాయకులు గండ్రేటి ఉగాది, అమ్మాజి, యం.సునీల్, శేషు, హరికృష్ణ, ఫరూఖి, రోయ్‌పాల్, తరుణ్ తదితరులు పాల్గొన్నారు.

వాకర్స్ క్లబ్‌లో యోగా దినోత్సవం నేడు

మురళీనగర్: మురళీనగర్ వాకర్స్ పార్కులో బుధవారం యోగా దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక కార్యక్రమాలు నిర్వహించనున్నట్లు వాకర్స్ క్లబ్ అధ్యక్ష, కార్యదర్శులు పల్లా చంద్రమౌళి, ఎల్‌వీ సుధాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 6.30 గంటల నుంచి యోగా శిక్షకుడు, కార్యవర్గ సభ్యుడు టి.వెంకటరమణ ఆధ్వర్యంలో యోగా అభ్యాసం నిర్వహిస్తామని ఆర్ట్ ఆఫ్ లివింగ్ సంస్థ ప్రతినిధులు చెప్పారు.

ఎన్‌టీఆర్ ముద్ర చెరగనిది

సీతంపేట: నందమూరి తారక రామారావు యుగపురుషుడని గీతం విద్యాసంస్థల అధినేత ఎం.భరత్ అన్నారు. వైజాగ్ ఫిల్మ్ సొసైటీ ఆధ్వర్యంలో ద్వారకానగర్ పౌరగ్రంథాలయంలో ఎన్టీఆర్ శతజయంతి వేడుకలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ సినీ, రాజకీయాల్లో ఎన్టీఆర్ తనదైన ముద్ర వేశారన్నారు. భరణికాన రామారావు, గోడి నరసింహాచారి, వీఎఫ్ఎస్ గౌరవాధ్యక్షులు నరవ ప్రకాశరావు పాల్గొన్నారు.

PUBLIC NOTICE
LOST OF DOCUMENT

ఇందుమూలంగా యావన్మందికీ తెలియజేయునది, నా క్లయింట్ విశాఖపట్నం జిల్లా, ఎస్.ఎ.డి. కొత్తరోడ్డు శాంతినగర్, తారకరామ ఎన్‌క్లేవ్, F.F, Flat No. E 205, కాపురస్థులు శెట్టి విజయ్ ఆనంద్ గారి కుమారుడు, **శెట్టి దీపక్ ఆనంద్** యిచ్చిన బోగట్టా మేరకు నా క్లయింట్ తన అక్కగారైన అమెరికా నివాసస్థులు **శెట్టి తనుజ** నుండి GPA పొంది యుండి, సదరు తనుజకు చెందిన దిగువ దాక్యుమెంట్, చెక్కులు తేది. **20-05-2023**న అక్కయ్యపాలెం నుండి ద్వారకానగర్‌కు ఇల్లు షిఫ్టింగ్ సమయంలో పోయినవి. కావున ఎవరికైనా దొరికినట్లయితే దయచేసి క్రింది అడ్రస్‌కు అందజేయవలసినదిగా కోరడమైనది. దాక్యుమెంట్ **వివరాలు:** 1) ఒరిజినల్ సేల్‌డీడ్, 2) HDFC Bank, Dwarakanagar Branch, Visakhapatnam vide A/c No. 00501530030598 Cheque Book, 3) Kotak Mahindra Bank, RTC Complex Branch, Visakhapatnam vide A/c No. 2111429404 Cheque Book.

K. APPARAO, Advocate
D.No. 55-24-3, LIG-106,
Sri Nirupama Apartments, H.B. Colony,
Visakhapatnam, Cell : 9440320923

వైభవంగా ముత్యమాంబ పండగ




అమ్మవారికి పూజలు చేస్తున్న కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ



ఆలయం వద్ద భక్తుల సందడి



అమ్మవారి ఘటాల ఊరేగింపు



ప్రత్యేక అలంకరణలో ముత్యమాంబ అమ్మవారు

సీతంపేట: అక్కయ్యపాలెం గ్రామ దేవత ముత్యమాంబ అమ్మవారి ప్రధాన పండగను మూడుగుళ్ల వద్ద గౌరీ సేవా సంఘం ఆధ్వర్యంలో మంగళవారం వైభవంగా నిర్వహించారు. తెల్లవారుజాము నుంచి అమ్మవారికి జలాభిషేకం, కుంకుమపూజలు జరిపించారు. అక్కయ్యపాలెం, జగన్నాథపురం, శ్రీనివాస నగర్, రామకృష్ణానగర్, మాదేటిగార్డెన్స్ ప్రాంతాలకు చెందిన గవర కులస్థులు, స్థానికులు పెద్ద ఎత్తున అమ్మవారిని దర్శించుకుని పూజలు చేశారు. అమ్మవారికి పసుపు, కుంకుమ, చీర, గాజులు, మొక్కుబడులు సమర్పించారు.

ఆకట్టుకున్న తిరువీధి ఉత్సవం

రామాలయం శతకం పట్టు నుంచి అమ్మవారి ఆలయం వరకు మేళతాళాలు, సాంప్రదాయ, సాంస్కృతిక ప్రదర్శనలతో తిరువీధి మహోత్సవం కనుల పండువగా జరిగింది. అమ్మవారి ప్రతిమను అక్కయ్యపాలెం వీధుల్లో ఊరేగించారు. అడుగడుగునా భక్తులు టెంకాయలు, హారతులు, ధూప దీపాలతో అమ్మవారికి నీరాజనాలు పలికారు. ప్రధాన రహదారుల్లో ఏర్పాటు చేసిన డ్యాన్స్ బేబీ డ్యాన్స్, ఆర్కెస్ట్రా, బుర్రకథ వంటి స్టేజి ప్రోగ్రామ్స్ విశేషంగా అలరించాయి. కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ అమ్మవారిని దర్శించుకున్నారు. గౌరీ సేవా సంఘం అధ్యక్షుడు కొయిలాడ వేణుగోపాల్, గౌరవాధ్యక్షులు పాలమరశెట్టి ఎస్.జె.వి. ప్రసాద్, చైర్మన్ రాజగిరి అప్పలరాజు, వైస్ చైర్మన్ మళ్ల త్రినాథరావు, ప్రధాన కార్యదర్శి ఆడారి పారుపల్లి రవి, డిప్యూటీ ప్రెసిడెంట్ పిల్లా ఫకీర్‌నాయుడు, కోశాధికారి పెంటకోట సత్యప్రసాద్, ఆడిటర్ పెంటకోట సత్యనారాయణ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

జగన్‌నే మళ్లీ సీఎం చేసుకుందాం



మహిళకు సంక్షేమ పథకాల లబ్ధిని వివరిస్తున్న కె.కె.రాజు, కార్పొరేటర్ కామేశ్వరి

కంచరపాలెం: అభివృద్ధి–సంక్షేమం రెండు కళ్లుగా పాలన సాగిస్తున్న జగన్‌మోహన్‌రెడ్డినే మళ్లీ సీఎంగా చేసుకుందామని ఉత్తర వైఎస్సార్‌సీపీ సమన్వయకర్త, రాష్ట్ర నెడ్ క్యాప్ చైర్మన్ కె.కె.రాజు అన్నారు. జీవీఎంసీ 47వ వార్డు రాంజీ ఎస్టేట్–1, బాపూజీనగర్, కప్పరాడ ప్రాంతాల్లో మంగళవారం నిర్వహించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రతి ఇంటికీ వెళ్లి ప్రభుత్వ సంక్షేమ ఫలాలను ప్రజలకు వివరించారు. సమస్యలపై ఆరా తీశారు. సంక్షేమ పథకాలు అమలు చేసి ఆయా పథకాలు నేరుగా లబ్ధిదారులకు అందే విధంగా ముఖ్యమంత్రి జగన్‌మోహన్‌రెడ్డి పని చేస్తున్నారని అన్నారు. కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ కంటిపాము కామేశ్వరి, యాత కార్పొరేషన్ చైర్మన్ పిల్లి సుజాత, నాయకులు ఎస్. అప్పారావు, వి.అప్పారావు, సుకుమార్, సాయి, నాగరాజు, చందురెడ్డి, అనిల్, రమేష్, వాసు, జయకుమార్, శ్రీను, రమణ, కృపా, ఎం.సునీల్, షేక్ బాబ్జి, గోవింద్, చిన్నా, గురువోజీ, జీవీఎంసీ అధికారులు, సచివాలయ సిబ్బంది, వలంటీర్లు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా కనకమాంబ మారువారం



ఉత్సవ కమిటీ చైర్మన్ సంతోష్‌ను సత్కరిస్తున్న అతిథులు

సీతంపేట: సీతంపేట గ్రామ దేవత కనకమాంబ అమ్మవారి మారువారం మంగళవారం ఘనంగా జరిగింది. శ్రీకృష్ణ యువజన సేవా సంఘం ఆధ్వర్యంలో అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. పరిసర ప్రాంత భక్తులు అమ్మవారిని దర్శించుకుని పసుపు, కుంకుమ సమర్పించారు. ఆలయ అర్చకులు శివగణేష్‌శర్మ ఆధ్వర్యంలో లోక కల్యాణార్థం శాంతిహోమం జరిపించారు. సంఘ ప్రతినిధులను, గ్రామ పెద్దలను సమన్వయపరుచుకుని అమ్మవారి పండగను విజయవంతం చేసిన ఉత్సవ కమిటీ చైర్మన్ సారిపిల్లి సంతోష్‌ను ఘనంగా సత్కరించి ప్రశంసాపత్రం అందజేశారు. పండగ నిర్వహణలో సహకరించిన ప్రతి ఒక్కరికీ సంతోష్ ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్, సంఘ ప్రతినిధులు, గ్రామ పెద్దలు బోర శ్రీనివాస్, ముద్దాడ కొండబాబు, నమ్మి వెంకట్, సారిపిల్లి గంగరాజు, సానబోయిన సురేష్, బోర వెంకటరమణ, ముప్పల పాపారావు, నమ్మి రవికుమార్, ముప్పల రాజు, సానబోయిన రాము, దాసరి కనకరాజు, ఆవాల రాంబాబు, జనార్దన్ పాల్గొన్నారు.

సత్కారం అందుకున్న 'ఆణిముత్యాలు'



టెన్త్‌లో ప్రతిభ కనబరిచిన విద్యార్థినిని సత్కరిస్తున్న కార్పొరేటర్ పద్మారెడ్డి

సీతమ్మధార : విద్యా రంగానికి ముఖ్యమంత్రి జగన్ మోహన్‌రెడ్డి పెద్ద పీట వేశారని 24వ వార్డు కార్పొరేటర్ సాడి పద్మారెడ్డి కొనియాడారు. మంగళవారం పీ అండ్ టీ కాలనీలో గల ఎస్‌ఎంసీహెచ్ హైస్కూల్‌లో జరిగిన 'జగనన్న ఆణిముత్యాలు' కార్యక్రమంలో ఆమె ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆమె పదవ తరగతిలో ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు అందించారు. మొదటి బహుమతి జి. శ్రావణి 542 మార్కులు సాధించగా ఆమెకు రూ.3వేలు అందించారు. అలాగే రెండో బహుమతి పి.లక్ష్మణసాయి 524, రూ.2వేలు, తృతీయ బహుమతి జి.గౌతమి 519 మార్కులు సాధించగా రూ.వెయ్యి నగదు అందజేశారు. దీంతో పాటు ప్రభుత్వం నుంచి మెడల్‌తో పాటు ప్రశంసా పత్రం అందించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీఎం విద్యా రంగంలో విప్లవాత్మక మార్పులు తీసుకువచ్చారని అన్నారు. ప్రతి విద్యార్థి ఉన్నత స్థానానికి చేరుకోవాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఎం రాంప్రసాద్, సాడి కేశవ రెడ్డి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

మర్యాదపూర్వక కలయిక



వైవీ సుబ్బారెడ్డికి కృతజ్ఞతలు తెలియజేస్తున్న పైడి రమణ

తాటిచెట్లపాలెం: విశాఖ విచ్చేసిన వైఎస్సార్‌సీపీ రీజినల్ కో–ఆర్డినేటర్ వై.వి.సుబ్బారెడ్డిని పార్టీ 45వ వార్డు అధ్యక్షుడు పైడి రమణ మర్యాదపూర్వకంగా కలిశారు. ఆంధ్రప్రదేశ్ ఎడ్యుకేషన్, వెల్ఫేర్ ఇన్‌ఫ్రాస్ట్రక్చర్ డెవలప్‌మెంట్ కార్పొరేషన్ డైరెక్టర్‌గా నియమితులైన సందర్భంగా ఆయన్ను కలిసి, కృతజ్ఞతలు తెలిపారు. నెడ్‌క్యాప్ చైర్మన్, వైఎస్సార్‌సీపీ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త కేకే రాజు, 45వ వార్డు కార్పొరేటర్ కంపా హనోక్‌కు ధన్యవాదాలు తెలియజేశారు.

జీవో నంబర్ 21 రద్దు చేయాలి



ధర్నాకు తరలి వెళ్తున్న కార్మిక సంఘం ప్రతినిధులు

మద్రిపాలెం: జీవో నంబర్ 21ని రద్దు చేయాలని విశాఖ జిల్లా ఆటోరిక్షా కార్మిక సంఘం ప్రతినిధులు డిమాండ్ చేశారు. ఏఐటీయూసీ ఆధ్వర్యంలో మంగళవారం ఉదయం ఆర్ అండ్ బీ జంక్షన్ నుంచి సర్వీస్ రోడ్డులో రవాణా శాఖ కార్యాలయానికి ర్యాలీగా వెళ్లి కార్యాలయం ముందు ధర్నా చేశారు. ప్రమాదంలో కార్మికులు మరణిస్తే రూ.10లక్షలు, సహజ మరణానికి రూ.5లక్షలు, ఉచిత బీమా పాలసీని ప్రభుత్వం వర్తింపచేయాలని, పెట్రోల్, డీజిల్ ధరలు జీఎస్టీ పరిధిలోనికి తీసుకు రావాలని నినాదాలు చేశారు. అనంతరం డీటీసీ జి.రాజారత్నంకు వినతిపత్రం అందజేశారు. డీటీసీ మాట్లాడు తూ జీవో నెంబర్ 21 ఆటో మోటార్ క్యాబ్ డ్రైవర్లపై కేసులు ఎక్కువగా రాయట్లేదని, ఈ విషయమై రాష్ట్ర ప్రభుత్వం మోటార్ రంగం కార్మికులపై సానుకూలంగా ఉందని వారికి వివరించారు. ఆటో యూనియన్ అధ్యక్షుడు షేక్ రెహమాన్, ప్రధాన కార్యదర్శి సీహెచ్ కాసుబాబు, ఏఐటీయూసీ డిప్యూటీ జనరల్ సెక్రటరీ ఎం.మన్మధ రావు, కె.సింహాద్రి తదితరులు పాల్గొన్నారు.

యోగాతో ఒత్తిడి దూరం



యోగా దినోత్సవంలో మాట్లాడుతున్న రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ విశ్వాంజలి ఎం.గైక్వాడ్



యోగా చేస్తున్న పాస్‌పోర్టు కార్యాలయం సిబ్బంది

మురళీనగర్: యోగ సాధన ద్వారా ఆరోగ్య సమస్యలను సులువుగా అధిగమించవచ్చని విశాఖపట్నం, విజయవాడ రీజనల్ పాస్‌పోర్ట్ ఆఫీసర్ విశ్వాంజలి ఎం.గైక్వాడ్ అన్నారు. విశాఖపట్నం కార్యాలయంలో మంగళవారం నిర్వహించిన యోగా దినోత్సవ కార్యక్రమంలో ఆమె మాట్లాడారు. ప్రతి రోజు యోగా చేయడం వల్ల ఒత్తిడి నుంచి బయటపడి చురుగ్గా ఉండవచ్చన్నారు. ఈ సందర్భంగా యోగా మాస్టర్ కేవీఎస్ఎస్ఎన్ మూర్తి ఆధ్వర్యంలో యోగాసనాలు వేశారు. వివిధ యోగాసనాల వల్ల కలిగే ఆరోగ్యపరమైన ప్రయోజనాలను పవర్ పాయింట్ ప్రెజెంటేషన్ ద్వారా వివరించారు. 'ట్రైన్ ద మైండ్ అండ్ ట్రైన్ ద బాడీ' అంశంపై ఆయన వివరించారు. నృత్యాంజలి స్పిరిట్ ఆఫ్ ఆర్ట్ అకాడమీ విద్యార్థుల శాస్త్రీయ నృత్య ప్రదర్శన ఆకట్టుకుంది. విద్యార్థులను రీజనల్ పాస్‌పోర్టు ఆఫీసర్ విశ్వాంజలి ఎం.గైక్వాడ్ సత్కరించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ పాస్‌పోర్టు ఆఫీసర్ కేఎస్ భాస్కరరావు, పాస్‌పోర్టు కార్యాలయం ఉద్యోగులు పాల్గొన్నారు.

ప్రత్యేక అలంకరణలో వారాహిదేవి



లలితాపీఠంలో దర్శనం ఇచ్చిన వారాహిదేవి

సీతంపేట: వారాహి నవరాత్రుల్లో భాగంగా లలితాపీఠంలో వారాహిదేవి మంగళవారం సాయంత్రం విశేష అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చారు. ఈ సందర్భంగా అమ్మవారికి అభిషేకాలు, సహస్రనామార్చన చేశారు. పరిసర ప్రాంతాల భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని, అమ్మవారికి పూజలు చేశారు. పీఠం మేనేజర్ మన్నవ కృష్ణసేన్ ఏర్పాట్లు పర్యవేక్షించారు.

నిందితుడు సతీష్‌ను కఠినంగా శిక్షించాలి



నిరసన వ్యక్తం చేస్తున్న దళిత సేన రాష్ట్ర నాయకులు

కంచరపాలెం: మాయ మాటలతో దళిత బాలికపై లైంగికదాడికి పాల్పడిన నిందితుడు సతీష్‌ను కఠినంగా శిక్షించాలని దళిత సేన రాష్ట్ర అధ్యక్షుడు పాల్తేటి పెంటారావు డిమాండ్ చేశారు. ఈ మేరకు ఊర్వశి కూడలిలోని దళితసేన కార్యాలయంలో మంగళవారం రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మీడియాతో మాట్లాడుతూ అమాయకురాలైన బాలికను హాస్టల్ నుండి బయటికి తీసుకెళ్లి మద్యం పట్టించి అఘాయిత్యానికి పాల్పడిన నిందితుడు సతీష్ మరో స్నేహితుడితో కలిసి లైంగిక దాడికి పాల్పడ్డారన్నారు. బాధితురాలికి న్యాయం జరిగే వరకూ దళితసేన అండగా ఉంటుందని స్పష్టం చేశారు. రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ గొల్లమాల అప్పారావు మాట్లాడుతూ ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా పోలీసులు రాజకీయ పలుకుబడి కలిగిన సతీష్‌ను కఠినంగా శిక్షించాలన్నారు. సమావేశంలో రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు నక్కెళ్ల నాగమణి, సిటీ ప్రెసిడెంట్ పుచ్చ కామేశ్వరరావు, తాడిపూడి సీతారాం, పట్నాల ఝాన్సీరాణి, గొల్లమాల మీనా తదితరులు పాల్గొన్నారు.

ఆరోగ్యంపై అప్రమత్తత అవసరం



అవగాహన సదస్సులో మాట్లాడుతున్న డాక్టర్ నిర్మల

కంచరపాలెం : బాలికల ఐటీఐలో బుధవారం బీఎన్ఆర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో 'బాలికలు–ఆరోగ్య సమస్యలు' అనే అంశంపై అవగాహన కార్యక్రమం చేపట్టారు. ముఖ్య అతిథిగా ప్రసూతి వైద్య నిపుణులు డాక్టర్ ఎ.నిర్మల బాలికలకు ఆరోగ్య సమస్యలు, వాటి పరిష్కారాలపై అవగాహన కల్పించారు. విద్యార్థినులసందేహాలను నివృత్తి చేశారు. కార్యక్రమంలో బాలికల ఐటీఐ ప్రిన్సిపాల్ వెంకటలక్ష్మి, ఫౌండేషన్ సభ్యులు జీవీ కృష్ణారావు, జి.సుమిత్ర తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదాలపై అవగాహన



కంచరపాలెం మెట్టు వద్ద అవగాహన కల్పిస్తున్న పోలీసులు

మద్రిపాలెం: రోడ్డు ప్రమాదాలపై కంచరపాలెం ట్రాఫిక్ పోలీసులు అవగాహన కార్యక్రమం చేపట్టారు. ట్రాఫిక్ సీఐ మళ్ల అప్పారావు ఆధ్వర్యంలో మంగళవారం కంచరపాలెం మెట్టు, జ్ఞానాపురం, తాటిచెట్లపాలెం, ఎన్ఏడీ తదితర ప్రధాన కూడళ్లలో పోలీసులు గతంలో జరిగిన రోడ్డు ప్రమాదాలను దృశ్య శ్రవణ వాహనాలపై ప్రదర్శిస్తూ అవగాహన కల్పించారు. ప్రతీ ఒక్కరు ట్రాఫిక్ నిబంధనలు పాటించాలని సూచించారు. చిన్న అజాగ్రత్త వల్ల ప్రమాదాల బారిన పడే అవకాశం ఉందని, అప్రమత్తంగా ఉండాలని తెలియజేశారు. ద్విచక్ర వాహనచోదకులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలన్నారు. కార్యక్రమంలో ఎస్ఐ పాపారావు పాల్గొన్నారు.

ఆసనాలతో అబ్బురపరుస్తూ..

యోగాలో మేటి కళ్యాణి స్నేహ శ్రీహర్షిణి



ఆసనాలతో అబ్బురపరుస్తున్న చిన్నారి స్నేహ



తాను సాధించిన అవార్డులతో స్నేహ

సీతమ్మధార : సీతమ్మధారకు చెందిన చిన్నారి పాలగుమ్మి కళ్యాణి స్నేహ శ్రీహర్షిణి (14) వివిధ యోగా పోటీల్లో మేటిగా నిలిచి అబ్బురపరుస్తోంది. ఆరవ సంవత్సరం నుంచే యోగా చేస్తున్న స్నేహ సుమారు 150 ఆసనాలు అవలీలగా వేయగలదు. ఎంతో కఠినమైన ఆసనాలను సైతం అలవకగా వేస్తూ ఆకట్టుకుంటోంది. ఎంతో కఠినమైన వృశ్చికాసనం, పశ్చిమోత్తాసనం, గర్భాసనం, కుర్మాసనం, ఓంకారాసనం వంటివి ఎంతో సలువుగా వేస్తూ ప్రతిభ చాటుతోంది. జిల్లా, రాష్ట్ర, జాతీయ స్థాయి పోటీల్లో రాణిస్తూ అంతర్జాతీయ స్థాయిలో పాల్గొనాలనే లక్ష్యంతో సాధన చేస్తోంది.

- 2015లో విశాఖ జిల్లా యోగ అసోషియేషన్ 11 సంవత్సరాల బాలబాలికలకు నిర్వహించిన యోగా పోటీల్లో ప్రథమ స్థానం సాధించడంతో తన విజయ ప్రస్థానం ప్రారంభించింది.
- 2015లో విశాఖ ఉత్సవ్‌లో నేచురోపతి, యోగా ఫెడరేషన్ ఆఫ్ ఇండియా సంయుక్తంగా నిర్వహించిన యోగా ఛాంపియన్‌షిప్ 18–20 సంవత్సరాల బాలికల విభాగంలో ప్రథమ స్థానం సాధించింది.
- 2015లో 8 సంవత్సరాల బాలబాలికలకు నిర్వహించిన ఉత్తరాంధ్ర స్థాయి యోగాసన పోటీల్లో ప్రథమ స్థానం సాధించి, రాష్ట్రస్థాయి పోటీలకు అర్హత సాధించింది.
- 2015లో తూర్పుగోదావరి జిల్లాలో నిర్వహించిన రాష్ట్రస్థాయి పోటీల్లో పతకం సాధించింది.
- 2016లో పతంజలి యోగా సెంటర్ నిర్వహించిన ఉత్తరాంధ్ర పోటీల్లో 8–14 సంవత్సరాల బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది.
- 2016లో ఆంధ్రప్రదేశ్ యోగా ఛాంపియన్ షిప్ 8–14 బాలికల ఉత్తరాంధ్ర స్థాయి యోగా పోటీల్లో ప్రథమ స్థానం సాధించి కోల్‌కతాలో జరిగిన జాతీయ స్థాయి పోటీలకు అర్హత సాధించింది.
- 2016లో విశాఖ ఉత్సవ్ సందర్భంగా స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియా (సాయ్) ఆహ్వానం మేరకు ప్రత్యేక ప్రదర్శన ఇచ్చి నాటి కలెక్టర్ ద్వారా గౌరవ పురస్కారం, నర్సీపట్నంలో జరిగిన బాలల దినోత్సవంలో పౌర సన్మానం పొంది సూపర్ కిడ్–2016 అవార్డుతో సత్కరించబడింది.
- 2017లో విశాఖ యోగా ఛాంపియన్‌షిప్ 8–14 బాలికల విభాగంలో ద్వితీయ స్థానం సాధించింది. అలాగే గౌతమి కళాక్షేత్రం ఆధ్వర్యంలో ఉగాది సందర్భంగా ఘన సన్మానం, సూపర్ యోగా కిడ్ అవార్డు సాధించింది.
- 2018–20లో రాష్ట్రస్థాయిలో పతకాలు సాధించింది.
- 2022 ఆజాదీకా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా జిల్లా పరిషత్ కార్యాలయంలో యోగాసనాలు ప్రదర్శించి పలువురి మన్ననలు పొందింది.
- 2022 స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా యోగా ప్రదర్శన ఇచ్చి ఆరోగ్య శాఖ మంత్రి, ఇన్‌చార్జి మంత్రి విడదల రజని, కలెక్టర్ డాక్టర్ మల్లికార్జున చేతుల మీదుగా జ్ఞాపిక స్వీకరించింది.

యోగాతో పాటు చిత్రలేఖనంలో ప్రావీణ్యం కలిగిన స్నేహ పలు పోటీల్లో పాల్గొని పతకాలు సాధించింది. ఈ సందర్భంగా స్నేహ మాట్లాడుతూ తల్లిదండ్రుల ప్రోత్సాహంతో అంతర్జాతీయ పోటీల్లో పాల్గొని రాష్ట్రానికి, దేశానికి మంచి పేరు తీసుకొస్తానని తెలిపింది.

యూజీడీ సమస్య పరిష్కరించండి

సీతంపేట: జీవీఎంసీ 25వ వార్డు కార్పొరేటర్ సారిపిల్లి గోవింద్ మంగళవారం గొల్లవీధి, క్లబ్ రోడ్ ప్రాంతాల్లో పర్యటించారు. ఈ సందర్భంగా గొల్లవీధి స్థానికులు యూజీడీ సమస్య గురించి ఆయన తెలిపారు. ఆయన వెంటనే యూజీడీ విభాగం ఏఈ రహీమ్, ఇంజినీరింగ్ ఏఈ శ్రీరామమూర్తిలను పిలిపించి సమస్య వివరించారు. వీలైనంత త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో సచివాలయం సెక్రటరి రామకృష్ణ, నీటి సరఫరా విభాగం వర్క్ ఇన్‌స్పెక్టర్ మూర్తి, స్థానిక నాయకులు బోర రమణ, సారిపిల్లి గంగరాజు, బోర శ్రీను, బోర పోలారావు, పల్లా నూకరాజు పాల్గొన్నారు.

కనకమహాలక్ష్మికి అష్టదళ పద్మారాధన

దాబాగార్డెన్స్: బురుజుపేటలో వెలసిన కనకమహాలక్ష్మి దేవస్థానంలో మంగళవారం 108 స్వర్ణపుష్పాలతో అష్టదళ పద్మారాధన నిర్వహించారు. ఉదయం 7 నుంచి 8 గంటల వరకు నిర్వహించిన ఈ పూజలో పలువురు ఉభయదాతలు పాల్గొన్నారు. కార్యక్రమంలో ఆలయ ఈవో కె. శిరీష, ధర్మకర్తల మండలి చైర్‌పర్సన్ కొల్లి సింహాచలం పాల్గొన్నారు.

22న సహస్ర తులసిపూజ : కనకమహాలక్ష్మి దేవస్థానంలో ఈ నెల 22న సహస్ర తులసిపూజ నిర్వహించనున్నామని ఈవో శిరీష తెలిపారు. ఈ పూజలో పాల్గొనదలిచే భక్తులు పూజా రుసుం రూ.1500 చెల్లించాలని ఈవో పేర్కొన్నారు.

108 అంబులెన్స్‌ల ఫిట్‌నెస్ పరిశీలన

మహారాణిపేట : రానున్న వర్షాకాలాన్ని దృష్టిలో పెట్టుకుని 108 అంబులెన్స్‌లను అధికారులు మంగళవారం పరిశీలించారు. అంబులెన్స్ పనితీరు, డ్రైవర్ల లైసెన్సులు, వాహనాల ఫిట్‌నెస్ తదితర అంశాలను పరిశీలించి డ్రైవర్లకు పలు సూచనలు చేశారు. రికార్డులు పరిశీలించారు. సంఘటన స్థలానికి 15 నిమిషాల్లో చేరుకునేందుకు డ్రైవర్లకు సూచనలు అందజేసి, సిబ్బంది సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఫ్లీట్ మేనేజర్ జగ్గరాజు, విశాఖపట్నం సిటీ కోఆర్డినేటర్ సురేష్ తదితరులు పాల్గొన్నారు.

48వ వార్డులో ఎల్ఈడీ లైట్ల ఏర్పాటు



ఇందిరానగర్‌లో ఎల్ఈడీ లైట్లు పరిశీలిస్తున్న కార్పొరేటర్ కవిత

కంచరపాలెం: జీవీఎంసీ 48వ వార్డు కొండవాలు ప్రాంతాల్లో నూతనంగా ఎల్ఈడీ వీధి దీపాలు ఏర్పాటు చేశారు. వీధి దీపాలు లేని 30 విద్యుత్ స్తంభాలను గుర్తించిన కార్పొరేటర్ గంకల కవిత జీవీఎంసీ ఎలక్ట్రికల్ అధికారుల దృష్టికి తీసుకెళ్లారు. దీంతో మంగళవారం ఇందిరానగర్, ఏఎస్ఆర్ నగర్, మహాత్మా గాంధీ నగర్, జైభారత్ నగర్ తదితర ప్రాంతాల్లో విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడీ లైట్లు అమర్చారు. ఆయా ప్రాంతాల్లో పనులను కార్పొరేటర్ గంకల కవిత, బీజేపీ సీనియర్ నాయకుడు అప్పారావు పరిశీలించారు. విద్యుత్ వెలుగులతో కొండవాలు ప్రాంతాల ప్రజలు హర్షం వ్యక్తం చేశారు.